బాలకార్మికులున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు

- ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, జూలై 11: జిల్లాలో బాలకార్మికులు ఉన్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్, పోక్సో కేసులపై కలెక్టర్ జిల్లాస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలై 1 నుంచి 31వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ బృందాలతో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. హోటళ్లు కిరాణం, ఇటుక బట్టి, పత్తిచేలల్లో బడీడు పిల్లలు పనిచేస్తుంటే రెస్కూ చేయాలన్నారు. పిల్లలతో ఎక్కడైనా వెట్టిచాకిరీ చేయిస్తున్నట్లు తెలిస్తే కేసులు నమోదు చేయాలన్నారు. రెస్కూ చేసిన పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి పిల్లలను విద్యాసంస్థల్లో చేర్పించాలన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీబాయి, విద్యాశాఖ ఏడీ నరహరి, హెల్త్ శాఖ పరిమళ, ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు చిన్నమ్మాథామస్, డీసీపీవో రాంబాబు, సీడబ్ల్యూసీ సభ్యురాలు వనజకుమారి, పోలీస్ రవిప్రకాశ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, జూలై 11: నాటిన ప్రతిమొక్కనూ రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సవాయిగూడెం శివారు అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ వారి జీవితంలో ని ముఖ్యమైన రోజుల్లో మొక్క నాటి వాటిని పెంచే అలవాటు చేసుకోవాలన్నారు. అధికారులు వారంవారం మొక్కల సంరక్షణపై సమీక్ష నిర్వహించి మొక్కల పెంపకానికి కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రకృతి మనం కాపాడితే అది భవిష్యత్ తరాలను కాపాడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, పట్టణ అధ్యక్షుడు చీర్లచందర్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, మార్కెట్ యార్డు అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి విలువైనది

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

సన్మానం పొందిన ఉపాధ్యాయులతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు, జూలై 11: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి విలువైనదని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్‌లో జీహెచ్ఎం ప్రతాపరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బదిలీ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బదిలీలను సమర్థవంతంగా నిర్వహించిన డీఈవోను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థి మొదటి గురువు ఐదేండ్ల వరకు తల్లి, మిగతా భవిశ్యత్ ఉపాధ్యాయుల చేతిలోనే నిర్మితమవుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, నాయకులు శ్రీనివాసురెడ్డి, రామన్న, దౌలన్న, గట్టు తాజామాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జోగుళాంబ సన్నిధిలో శిక్షణ కలెక్టర్లు

జోగుళాంబ ఆలయంలో శిక్షణ కలెక్టర్లు

అలంపూర్, జూలై 11 : ఐదో శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను గురువారం శిక్షణ కలెక్టర్లు ఉమాహారతి, అజ్మీరా శంకత్ కుమార్, గరిమా నరుల, అభిగ్నన్ మాలవియా, అజయ్ యాదవ్, మరినల్ శాస్త్ర, మనోజ్ మొత్తం ఏడుగురు దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో పురేందర్‌కుమార్, అర్చకులతో కలిసి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట తాసీల్దార్ మంజుల, ఆర్ఐ మాసూం తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది

జి. ఊర్మిళ భర్త జి. శశిధర్ రెడ్డి, వృత్తి: ఫార్మర్, వయస్సు: 44 సం॥లు, విల్లా నెంబర్:3, ఆర్.వి. నిమన్ కిస్మత్‌పూర్, హైదరాబాద్, నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్: 5028/2013 మరియు లింక్ డాక్యుమెంట్ నెంబర్: 3815/2008, 8683/1989, ప్లాట్ నెం. 08 మరియు 09, సర్వే నెంబర్: 239, మొత్తం గజాలు: 550, మరికల్ నుండి జిన్నారం మా ఇంటికి వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి, ఎవరికైన దొరికినచో ఈ నెంబర్లను సంప్రదించగలరు.
9347729789, 9849329789.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రతివిద్యార్థికి విద్యాభరోసా కార్డు ఇవ్వాలి

- ఇంటర్ కాలేజీలు ప్రారంభమైనా పుస్తకాలేవీ?
- విద్యాశాఖ లేని మొట్టమొదటి ప్రభుత్వం!
- ఓయూలో విద్యార్థులు, విలేకరులపై దాడి శోచనీయం
- బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం నాయకులు

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

వనపర్తి, జూలై 11: రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఆయా స్థాయిలో ఉన్నవారికి స్కాలర్‌షిప్స్, విద్యాభరోసా కార్డులు అందిస్తామని మోసపూరిత హామీలిచ్చి ఈరోజు మరిచిపోయిందని బీఆర్ఎస్ యువజన విభాగాల నాయకులు గిరి, వాల్మీకి సునీల్, హేమంత్ విమర్శించారు. గురువారం మాజీ మంత్రి నివాసంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ.15వేలు, పట్టభద్రులకు రూ.25వేలు, పోస్టు గ్రాడ్యుయేట్లకు రూ.లక్ష, అలాగే విద్యాభరోసా కింద రూ.5లక్షల కార్డు అందిస్తామని మాయమాటలు చెప్పారన్నారు. ఇంటర్ కాలేజీలు ప్రారంభమై రెండు నెలలుగా కావస్తున్నా.. ఇంతవరకు పుస్తకాల పంపిణీకి చర్యలు చేపట్టలేదన్నారు. రాష్ట్రంలోని 422ఇంటర్ కళాశాలలో పనిచేస్తున్న 1,654మంది గెస్టు ఫ్యాకల్టీకి ప్రభుత్వం నుంచి ఎలాంటి భరోసా అందించకపోవడంతో వారి భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. దేశ చరిత్రలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. సీఎంతోనే విద్యాశాఖను పెట్టుకోవడంతో పరిపాలన, పర్యవేక్షణ లేకపోవడంతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ భ్రష్టుపట్టి పోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇటీవల తన సోషల్ మీడియా మధ్యమాల్లో 70 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ అని చెప్పి బురిడి కొట్టించే ప్రయత్నం చేశారని, నిజంగా మీరు తీసుకొస్తే దానికి సంబంధించిన జీవో, స్థలం ఎక్కడ కేటాయించారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టుల భర్తీ చేయలేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేయకపోవడంతో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. రాష్ట్రం లో నూతనంగా మరో 4 ఐఐఐటీలు, స్పోర్ట్స్ స్కూల్స్, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, పథకాల అమలు ఎప్పుడో చెప్పాలన్నారు. గత ప్రభుత్వం చేసిన పథకాలను మరుగున పడేసే పనిలో ఉన్నారు తప్పా.. మరొకటి చేసేదేమీ లేదన్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులకు ఇస్తానన్న రూ.10వేలు ఎప్పుడిస్తారో చెబితే వారందరినీ ప్రజాభవన్‌కు తీసుకొస్తామన్నారు. లేకపోతే పదో తరగతి విద్యార్థులతో పెద్దఎత్తున్న ఆందోళన చెపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, విద్యార్థి విభాగం నాయకులు రాము, నందిమళ్ల సుబ్బు, మోహన్‌కుమార్‌యాదవ్, విజయ్‌కుమార్, రాజుసాగర్, అలీమ్, అఖిలేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

గద్వాలటౌన్, జూలై 11: జనాభా నియంత్రణలో ప్రతిఒక్కరూ భాగస్వాములైనప్పుడే జనాభా నియంత్రణ సాధ్యమవుతుందని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బస్తీ దవాఖానలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. అధిక జనాభా కారణంగా ఆర్థికాభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందన్నారు. జనాభా పెరుగుదలతో కలిగే అనర్థాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు ఇర్షాద్, రాజు, రమేశ్, కిరణ్‌కుమార్, రాధిక, అధికారులు మధుసూదన్‌రెడ్డి, తిరుమలేశ్‌రెడ్డి , అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యాధికారులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ ప్రారంభం

వనపర్తి, జూలై 11: దేశ జనాభా వృద్ధిలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, రానున్న రోజుల్లో జనాభా పెరుగుదలతో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవంపై చేపట్టిన ర్యాలీని మున్సిపల్ చైర్మన్ మహేశ్, కౌన్సిలర్ నాగన్నయాదవ్‌తో కలిసి డిప్యూటీ డీఎంహెచ్‌వో జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాత్కాలిక, శ్వాశత పరిష్కార మార్గాల ద్వారా కుటుంబ నియంత్రణను పాటించి జనాభా వృద్ధిని అరికట్టవచ్చన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి మంజుల, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మధు, జిల్లా స్టాటిస్టికల్ అధికారి నార్య, బుగ్గప్ప, సూపర్‌వైజర్లు నర్సింగ్‌రావు, మహేశ్వరాచారి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో

గద్వాలలో అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జూలై 11: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అధిక జనాభాతో కలిగే అనర్థాలు, జరిగే నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ క్లేవిన్ మార్క్, డాక్టర్ అంజలి సీహెచ్‌వో సిద్ధగౌడ్, హెచ్ ఎస్ కౌసల్య ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలకలం రేపుతున్న గొర్రెల చోరీ

ఆత్మకూరు, జూలై 11: పట్టణానికి చెందిన మణివర్ధన్ రెడ్డి తోటలో జరిగిన గొర్రెల చోరీ కేసు కలకలం రేపుతున్నది. గతనెల 29న చోరీ జరుగగా పోలీసులు త్వరితగతిన కేసును ఛేదించి నిందితుల పేర్లను బయటపెట్టడంలో పోలీసులు తాత్సారం చేస్తున్నారని బాధితుడు మణివర్ధన్‌రెడ్డి ఆరోపిస్తున్నాడు. అసలు నిందితులను తప్పిస్తూ అమాయకులను కేసులో ఇరికించి కేసును పూర్తిచేసేందుకు పోలీసులు చూస్తున్నారని విమర్శిస్తున్నాడు. పై ఆరోపణలతో బాధితుడు మణివర్ధన్‌రెడ్డి బుధవారం రాత్రి ఆత్మకూరుకు చెందిన వివిధ వాట్సాప్ గ్రూపుల్లో ఓ రాజకీయ నాయకుడి పేరును ప్రస్తావిస్తూ పోలీసులు కేసులో అతడి పేరును తొలగించి తనకు అన్యాయం చేస్తున్నారని ఆడియో రికార్డింగ్ పోస్ట్ చేశాడు. స్థానికుడి పాత్ర లేకుండా తన తోటలోని సమాచారం దొంగలకు తెలిసే అవకాశం లేదని, పోలీసులు కేసును తప్పుదోవ పట్టించి అమాయకులను రిమాండ్ పంపించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశాడు. ప్రముఖ రాజకీయ నాయకుడి పేరును ప్రస్తావించి బాధితుడు చేసిన ఆడియో వైరల్ కావడంతో పట్టణంలో కలకలంరేగింది. పోలీసుల పనితీరు పట్ల బాధితుడు చేసిన ఆరోపణలు వివిధవర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. దీంతో కేసు ఎలా కొలిక్కి వస్తుందోనంటూ అందరూ ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా కొందరు రాజకీయ ప్రతినిధులు తనతో సంధి జరిపేందుకు చూస్తున్నారని మణివర్ధన్‌రెడ్డి చెబుతున్నాడు.

హుండీని కాజేసిన దుండగులు

గద్వాల అర్బన్, జూలై 11: గుడిలో పూజలు చేసి మొక్కాల్సింది పోయి గుడిలోని హుండీని గుర్తు తెలియని దుండగులు కాజేసిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు.. జిల్లా కేంద్రంలోని రెండో వార్డులో తాయమ్మ ఆలయంలో బుధవారం మధ్యరాత్రి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి గుడిలో హుండీ అపహరించి అందులోని రూ.60వేల నగదు తీసుకొని సమీపంలోని రైస్ మిల్లు వద్ద హుండీ పాడేసి పరారయ్యారు. సీఐ భీంకుమార్ ఘటనా స్థలానికి చేరుకొని దొంగతనంపై ఆరా తీశారు. గుడి నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు.

కుందేళ్ల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

గోపాల్‌పేట, జూలై 11: కుందేళ్ల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన ఘటన రేవల్లి మండలంలోని చెన్నారం శివారులో చోటుచేసుకున్నది. ఎస్సై తిరుపతిరెడ్డి కథనం మేరకు.. రేవల్లి మండలంలోని చీర్కపల్లికి చెందిన కోనేరు పోశన్న (52) ఈనెల 9 న రాత్రి గొల్లపల్లికి చెందిన కలిమెల్ల సూరయ్యతో కలిసి కుందేళ్ల వేటకు వెళ్లాడు. మరుసటి రోజు ఇద్దరు కలిసి తల్పునూర్ తండాలో మద్యం సేవించి, తిరిగి చెన్నారం శివాలో కుందేళ్ల వేటకు వెళ్లారు. పోశన్నకు మద్యం మత్తు ఎక్కువై అక్కడే పడుకోగా.. సూరయ్య ఇంటికి వెళ్లిపోయాడు. ఎంతకీ పోశన్న ఇంటికి రాకపోవడంతో అతడి కొడుకు ఎల్లస్వామి వెతకగా.. గురువారం చెన్నారం శివారులోని చంద్రగుట్ట ప్రాంతంలో పోశన్న శవమై కనిపించాడు. ఎల్లస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, మృతదేహాన్ని రేవల్లి దవాఖానలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి

గట్టు, జూలై 11: నేతువానిపల్లికి చెందిన బాలుడు అభిరామ్(6) చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ దవాఖానలో మృతిచెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ గోపాల్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బోయ తిమ్మప్ప చిన్న కుమారుడు అభిరామ్ 3వ తేదీన సమీపంలోని తిమ్మప్ప ఇంటి వద్ద ఆడుకుంటూ పక్కనే ఉన్న గోడపై ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడగా.. తలకు గాయాలయ్యాయి. వెంటనే కర్నూలు దవాఖానకు తర లించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు.

పార్టీలకతీతంగా అభివృద్ధికి పాటుపడాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఆత్మకూరు, జూలై 11: బేషజాలకు పోకుండా పార్టీలకతీతంగా అభివృద్ధికి పాటుపడుదామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రతి గడపకు ఆరు గ్యారెంటీలు అందజేస్తామన్నారు. రైతుల కష్టాలను తొలగించేలా ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ రద్దుచేస్తామన్నారు. పంద్రాగస్టు వరకు రుణమాఫీ జరుగుతుందని భరోసా కల్పించారు. అనంతరం 63 కల్యాణలక్ష్మి, 13 షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డిల నేతృత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.2కోట్లు నిధులు సమకూర్చాలని పాలకవర్గం వినతిపత్రం అందజేశారు. అనంతరం తాసీల్దార్ రాజు ఎమ్మెల్యే శ్రీహరిని సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ గీత సెల్ కన్వీనర్ నాగరాజుగౌడ్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, నాయకులు గంగాధర్‌గౌడ్, రహమతుల్లా, పరమేశ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందుకున్న లబ్దిదారులతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

రెవెన్యూ డివిజన్‌గా గుర్తించాలి

ఆత్మకూరును రెవెన్యూ డివిజన్‌గా గుర్తించాలని కోరుతూ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించినట్లు అశ్విన్‌కుమార్, ఆనంద్, సూరి, చందు, సమ్మద్, బాలకృష్ణ, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

అమరచింత, జూల్ 11: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినతిపత్రం అందజేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు అరుణ్‌కుమార్ తెలిపారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి కళాశాల ఏర్పాటుకు విద్యాశాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

హెలిప్యాడ్ పరిశీలన

వనపర్తి టౌన్, జూలై 11: ఉప ముఖ్యమంత్రి, మంత్రులు వనపర్తి జిల్లాలో శుక్రవారం పర్యటిస్తున్న సందర్భంగా సభాస్థలి హెలిప్యాడ్ ప్రదేశాన్ని ఇన్‌చార్జి ఎస్పీ శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రితోపాటు వివిధ శాఖల మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు 250మంది రైతులతో రైతుభరోసా పథకంపై అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. సభాస్థలతో పాటు వీఐపీ పార్కింగ్, బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ కృష్ణకిశోర్, వెంకటేశ్వరరావు, సీఐ నాగభూషణం ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఆర్‌జేడీ

కొత్తకోట, జూలై 11: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను గురువారం ఆర్‌జేడీ ఉషారాణి తనిఖీ చేశారు. పాఠశాలలో పదో తరగతి ఇంగ్లిష్ మీడియం విద్యార్థినుల సామర్థ్యాలను పరీక్షించారు. దుస్తులు, నోట్‌బుక్కుల పంపిణీని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఆ పాఠశాలలో ఆర్ట్ కాప్ట్ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వారికి కేటాయించిన ఆర్ట్ క్రాప్ట్ తరగతులను వారే నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాజేశ్వరి, శ్రీదేవి, మునీంద్రమ్మ, పుష్ప, సుల్తాన, ప్రసన్న, హసినాబేగం, రఘురాం, రమేశ్, ప్రభావతి పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

వనపర్తి టౌన్, జూలై 11: సిద్ధిపేటలో న్యాయవాది రవి కుమార్‌పై పోలీసులు చేపట్టిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ గురువారం వనపర్తి జిల్లాలోని అన్ని కోర్టుల్లో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర బార్ అసోసియేషన్ పిలుపు మేరకు విధులు బహిష్కరించామని వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌యాదవ్, బాలనాగయ్య పేర్కొన్నారు. న్యాయవాదులపై పోలీస్ వ్యవస్థ చేస్తున్న తీరు సరైంది కాదన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, పురుషోత్తం, నాగేశ్వర్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు, రాందూళి, శ్రీనాథ్, రియాజ్, అనంతరాజు, కృష్ణ య్య, నరేందర్ తదితరులు ఉన్నారు.

ప్రజలకు అండగా నిలవాలి

వనపర్తి టౌన్, జూలై 11: ప్రజా సేవలో జనానికి అండగాని లిచిన వారే నిజమైన నాయకులని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ చేసిన గుండ్రాతి వామన్‌గౌడ్‌ను గురువారం జిల్లా కేంద్రంలో సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, నిరంజనయ్య, రంగయ్యగౌడ్, నరసింహాశర్మ, నాగరాజు, శ్రీనివాస్, స్వామి, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

అవగాహన కల్పిస్తాం

అయిజ, జూలై 11 :దేశంలో మొట్టమొదటి సారిగా నానో యూరియా, డీఏపీని లిక్విడ్ రూపంలో తయారు చేసి అందించిన ఘనత ఇఫ్కోదే అని ఇండియన్ ఫార్మర్, ఫర్టిలైజర్ కో ఆపరేటివ్ లిమిటెడ్ మార్కెటింగ్ మేనేజర్ కృపాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో నడుస్తున్న ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణం, సూపర్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. క్రిమిసంహకార మందులను స్ప్రే చేయించేందుకు డ్రోన్‌ను సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలి పారు. నానో, సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తి కేసు నమోదు

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 11 : అక్రమంగా పొలం దున్నిన వ్యక్తిపై కేసునమోదైన ఘటన కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై స్వాతి కథనం మేరకు ధర్మవరం గ్రామానికి చెందిన అక్కాచెల్లెళ్లు వరలక్ష్మి,లోకేశ్వరి తమ పొలం 4ఎకరాల4గుంటల పొలాన్ని హరిబాబు అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. హరిబాబు వారి పొలంలో పత్తి సాగు చేస్తున్నాడు. అయితే గురువారం అదే గ్రామానికి చెందిన పెద్దనారాయణ, రాముడు, అడవి రాముడు కలిసి హరిబాబు వేసిన పత్తివిత్తనాల పొలాన్ని అక్రమంగా దున్నారు. దీంతో బాధితుల ఫిర్యాదు చేయగా వారిపై పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హుండీ ఆదాయం @ రూ.58లక్షలు

అలంపూర్,జూలై 11 : పట్టణంలోని జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల హుండీ ఆదాయం రూ.58,66,623 వచ్చినట్లు ఆలయ ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. గడిచిన 110రోజులకు గానూ గురువారం ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. జోగుళాంబ ఆలయ హుండీ ఆదాయం రూ.49,12,941 కాగా, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.9,37,134 రాగా, అన్న సత్రం హుండీ ఆదాయం రూ.16,548 వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా 3 అమెరికన్ డాలర్లు, 5 ఆస్ట్రేలియా డాలర్లు, 5 దుబాయ్ దినార్స్,10 సింగపూర్ డాలర్లు, 5 కెనడా డాలర్లులతో పాటు 33గ్రాముల మిశ్రమ బంగారం, 344 గ్రాముల మిశ్రమ వెండి సమకూరినట్లు